సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

జమీగొల్వేపల్లి(పామర్రు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, ఎంపీపీ డి.అశోక్‌కుమార్ విజ్ఞప్తిచేశారు. మండలంలోని జమీగొల్వేపల్లి సచివాలయం వద్ద జగనన్న సురక్ష సేవా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు వల్లభనేని బుల్లిబాబు, కొల్లి గోపాలకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, సర్పంచ్ శాంతకుమారి, పీఏసీఎస్ అధ్యక్షురాలు కనుమూరు ధనలక్ష్మి, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు ప్రయోజనం

మొవ్వ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రం మొవ్వ సచివాలయంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తూ ప్రజా ప్రయోజక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అనంతరం 494 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు ఎంతో మేలు

దోసపాడు(పెదపారుపూడి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండలంలోని దోసపాడు కల్యాణ మండపంలో జగనన్న సురక్ష కింద ధ్రువీకరణ పత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాములపాడు సచివాలయ పరిధిలోని పాములపాడు, దోసపాడు, నాగాపురం గ్రామంలో సుమారు 1300 మంది లబ్ధిదారులకు ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా ధ్రువీకరణ పత్రాలను అందజేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిగురుపాటి అశోక్‌కుమార్, జగనన్న సురక్ష మండల ప్రత్యేకాధికారి ఎంఎస్ఏ దివాకర్, ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి.నాగభూషణం, మాజీ జెడ్పీటీసీ మూల్పూరి హరీష, సర్పంచ్‌లు ప్రత్తిపాటి హర్షవర్ధన్, నాగదేశి సుబ్రహ్మణ్యం, గోళ్ళ సోమేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కుమ్మరి రాజేష్, బొల్లవరపు దాసు తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న పామర్రు జెడ్పీటీసీ స్వరూపరాణి, ఎంపీపీ అశోక్‌కుమార్

ప్రజలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష

గుడివాడరూరల్: ప్రజలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపీపీ గద్దే పుష్పరాణి తెలిపారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో దరఖాస్తు చేసుకున్న 465 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ తదితరులు మాట్లాడారు. అనంతరం మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు విక్టర్ ఎంపీపీ, జెడ్పీటీసీలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఇన్‌చార్జి ఎంపీడీవో దేవరపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ వెలగలేటి రమ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గద్దే రాము, సూరపనేని కళ్యాణ్, అట్లూరి గాంధీ, ఆర్ఐ నాగబాబు, సచివాలయ, రెవెన్యూ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



పెదపారుపూడిలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ గోగం సురేష్ తదితరులు

పేదలకు రక్ష జగనన్న సురక్ష

గుడ్లవల్లేరు: గతంలో వలె కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా జగనన్న సురక్ష పథకంతో పేద ప్రజలకు అన్ని రకాల ధ్రువపత్రాలను ఇంటి వద్దే అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు అన్నారు. జగనన్న సురక్ష సభను గురువారం శేరీ దగ్గుమిల్లి గ్రామ సచివాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా 332 ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



దొండపాడులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న గుడివాడ రూరల్ ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ

వీరంకిలో 526 మందికి సర్టిఫికెట్ల పంపిణీ

పమిడిముక్కల: మండలంలోని వీరంకి సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 526 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాప్రవీణ్, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ కాసాని నాగేశ్వరమ్మ, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, సచివాలయ మండల కన్వీనర్ పరసా జగన్, వైఎస్సార్ సీపీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, రామకృష్ణ, పరసా చిన బాబు, కొణతం శివరామకృష్ణ, కూరపాటి రాణి పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ధ్యేయం

ముదినేపల్లి రూరల్ : గ్రామీణ ప్రాంత ప్రజలకు కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని కాకరవాడలో రూ.43 లక్షల జలజీవన్‌మిషన్ నిధులు మంజూరు కాగా ఇందుకు సంబంధించిన పనులను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలుషిత నీటితో గ్రామీణ ప్రాంత ప్రజలు అనారోగ్యాలపాలై అవస్థలు పడుతున్నారని, ఈ పరిస్థితిని నివారించేందుకు ముఖ్యమంత్రి జగనన్న స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు జలజీవన్ మిషన్ ద్వారా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇకముందు గ్రామాల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ కాగిత రామారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మోట్రు ఏసుబాబు, శొంఠి నాగరాజు, కొల్లి నాని, పేతు రాజా, దివి సతీష్ పాల్గొన్నారు.

ఎంఈఓ-1గా బాధ్యతలు చేపట్టిన సేవ్యానాయక్

ముదినేపల్లిరూరల్: ముదినేపల్లి ఎంఈఓ-1గా ఎం.సేవ్యానాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. నూజివీడు ఎంఈఓగా కొనసాగుతున్న ఆయన పూర్తి అదనపు బాధ్యతలతో మండలంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంఈఓ-2 కె.నరేష్‌కుమార్ సేవ్యానాయక్‌కు విధులకు సంబంధించిన రికార్డులను అప్పగించారు.

రోడ్డుకు మరమ్మతులు

మండవల్లి: మండవల్లి జాతీయ రహదారిపై గురువారం మరమ్మతులు చేపట్టారు. ఇటీవల స్పందనలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక బాధ్యులు ఎల్ఎస్ భాస్కరరావు, టి.అప్పారావు జాతీయ రహదారి గుంతలతో నిండిఉందని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఈఓపీఆర్డీ బి.ఆనంద బాబు ఆర్‌అండ్‌బీ రహదారిపై మరమ్మతులు ప్రారంభించారు.

శ్మశానవాటిక సమస్యపై కలెక్టర్‌ను నివేదిక కోరిన లోకాయుక్త

పమిడిముక్కల: గత కొన్నేళ్లుగా శ్మశానభూమి లేని కృష్ణాపురం శివారు బాబూ జగ్జీవన్‌రామ్ నగర్ సమస్యపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును నివేదిక కోరుతూ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. జగ్జీవన్‌రామ్ నగర్ ప్రజలు మృతదేహాలు ఖననం చేసేందుకు తగిన శ్మశాన భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని, కృష్ణాపురం-ఏలూరు రహదారి మార్జిన్‌లో మృతదేహాలను ఖననం చేస్తున్నారని తాను లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. శ్మశానవాటిక నిమిత్తం భూమిని సేకరించి కేటాయించాలని కోరుతూ ఫిర్యాదు చేయగా, సెప్టెంబర్ 27వ తేదీ లోగా నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్‌ను లోకాయుక్త ఆదేశించిందని తెలియజేశారు.

క్లుప్తంగా

నేడు మర్రివాడలో సచివాలయ భవనం ప్రారంభం

పమిడిముక్కల: మండలంలోని మర్రివాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, సిమెంట్ రోడ్లను శుక్రవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొంటారని చెప్పారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు అప్పికట్లలో గడపగడపకు మన ప్రభుత్వం

అప్పికట్ల(పెదపారుపూడి): మండలంలోని అప్పికట్ల గ్రామంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ హాజరుకానున్నట్లు ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

దోసపాడు(పెదపారుపూడి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి ఎంఎస్ఏ దివాకర్ అన్నారు. మండలంలోని దోసపాడు జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం, గుడ్లు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులను పలు అంశాలపై పశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో హెచ్ఎం రమణారావు పాల్గొన్నారు.

ఏలూరు కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

పామర్రు: కృష్ణాజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన ఏలూరు జిల్లా కలెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్, ఇతర అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ గురువారం డిమాండ్ చేశారు. ఆయన పామర్రులో మాట్లాడుతూ జిల్లా పరిషత్ సమావేశానికి తప్పనిసరిగా హాజరయ్యే విధంగా తగిన ఉత్తర్వులను జారీచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

27న ఆలయ హుండీ కానుకల లెక్కింపు

పామర్రు: ఉంద్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలోని హుండీ కానుకలను ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు లెక్కిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.సత్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయ, ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో హుండీలు తెరిచి లెక్కిస్తారని, ఆసక్తి గల భక్తులు అందరూ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు.

టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు తాళాలు అందజేత



గుడివాడటౌన్: సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. స్థానిక కైకాల సత్యన్నారాయణ కళామందిరంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు గురువారం తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనలో టిడ్కో ఇళ్లకు ఏవిధమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయకుండా వదిలివేశారన్నారు. ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ముఖ్యమంత్రిని ఒప్పించి సుమారు రూ.600 కోట్లతో మౌలిక వసతులు కల్పించారన్నారు. మొత్తం 8,912 గృహాలను దఫాలవారీగా లబ్ధిదారులకు అందజేస్తారన్నారు. ఇందులో భాగంగా గురువారం 398 మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు, కేటాయింపు పత్రాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు చింతల భాస్కరావు, వీరిశెట్టి నరసింహారావు, శ్రీనివాస చక్రవర్తి, మాదాసు లక్ష్మీకుమారి, సూర్యప్రభ, వైఎస్సార్‌సీపీ నాయకులు మండలి హనుమంతరావు, జోగా నాగేశ్వరరావు, దుడ్డు చిన్నా, మూడెడ్ల ఉమ, గగారిన్ పాల్గొన్నారు.

విద్యార్థికి ల్యాప్‌టాప్ వితరణ

కైకలూరు: పేద బ్రాహ్మణ విద్యార్థికి కైకలూరు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం రూ.50 వేలు విలువ చేసే ల్యాప్‌టాప్‌ను ఎంపీపీ అడవి కృష్ణ అందించారు. ఆటపాక గ్రామానికి చెందిన బందా రాధాకృష్ణ పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతని ఆర్థిక పరిస్థితి మెరుగ్గా లేదని తెలుసుకున్న బ్రాహ్మణ సంఘం అతనికి ల్యాప్‌టాప్‌ను అందించింది. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గొర్తి ప్రభాకర దీక్షితులు, గురజాడ ఉదయశంకర్, బ్రాహ్మణ ప్రముఖులు వేంపాటి విష్ణు, ఉప్పులూరి ముత్తంరాజు శర్మ, మద్దూరి దుర్గాప్రసాద్, బందా చంద్రశేఖర్, వేంపాటి గోవిందు, గుడిపాటి జగన్నాథ్, పంద్రంగి ప్రసాద్ పాల్గొన్నారు.

తామరకొల్లులో 1539 ధ్రువపత్రాలు పంపిణీ

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మదిలో మెదిలిన ఆలోచనకు రూపమిచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమం సత్ఫలితాలనిస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. తామరకొల్లు సచివాలయంలో గురువారం సర్పంచ్ భట్రాజు శివాజీ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తామరకొల్లు సచివాలయ పరిధిలో 1539 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందించారు. ఎంపీపీ అడవి కృష్ణ, ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, కైకలూరు, పెంచికలమర్రు సర్పంచ్‌లు దానం మేరీ నవరత్న కుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు నెహెమియా, ఉపసర్పంచ్ హేమ, మీగడ సత్యనారాయణ, కాకర్ల పేతురు, బోడావుల అప్పయ్య, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రారంభించారు.



తామరకొల్లులో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

జగనన్న సురక్షతో సత్వర సేవలు

కైకలూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సత్వర సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. కలిదిండి మండలం సంతోషపురం సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, సర్పంచ్ ద్రోణాద్రి నాగలక్ష్మి, ఎంపీటీసీ నంద్యాల ఏడుకొండలు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, తహసీల్దార్ వంశీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రూ.7.60 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

ముదినేపల్లిరూరల్: జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని శ్రీహరిపురం సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించారు. సభలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలురకాల సేవలకు సంబంధించిన 866 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, శ్రీహరిపురం, కాకరవాడ సర్పంచ్‌లు పరసా విశ్వేశ్వరరావు, కాగిత రామారావు, ఎంపీటీసీ మరీదు వరలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు శొంఠి నాగరాజు, రంగిశెట్టి నరసింహారావు, బేతపూడి వెంకటరమణ, గంటా కోటేశ్వరరావు, ఎంపీడీవో పి.మల్లీశ్వరి, తహసీల్దార్ కె.శ్రీనివాస్, పలుశాఖల అధికారులు, సిబ్బంది, నేతలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సత్వర ప్రయోజనం

మండవల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్షతో అందరికీ సత్వర ప్రయోజనం వాటిల్లుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని ఉనికిలి గ్రామ సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు 209 సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), జెడ్పీటీసీ ముంగర విజయ నిర్మల, వైస్ ఎంపీపీ అగస్తి ఆదివిష్ణు, సర్పంచ్ ఇమ్మడి అన్నమ్మ, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన వరప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శ్రీహరిపురంలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

బడుగుల అభ్యున్నతికి వైఎస్సార్‌సీపీలో పెద్ద పీట

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కాజ(మొవ్వ): గడిచిన నాలుగేళ్ల కాలంలో రాష్ట రాజకీయాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యమిస్తూ బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మొవ్వ మండలం కాజ సచివాలయం-2 పరిధిలోని రాచర్లపాలెం, కోళ్లపాలెం, పద్దారాయుడు తోట గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహించారు. అధికారులు, వలంటీర్లు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు ఏమేరకు లబ్ధి చేకూరుతుందో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే అనిల్ మాట్లాడుతూ కోట్లాదిమంది అర్హులైన లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అవినీతి రహితంగా పాలన సాగిస్తూ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వలంటీర్లతో మెరుగైన పాలన అందిస్తున్నా ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, గ్రామ సర్పంచ్ తాతా స్వప్న, ఎంపీటీసీ మురారి సత్యనారాయణ, ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ జోగి రామచంద్రరావు, మర్రిరెడ్డి ఖాజీ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పేకేటి సీతారామిరెడ్డి, వేల్పూరి వెంకయ్య, కొడాలి నాగరాజు, రాయవరపు రాజేష్, పంచాయతీ పాలకమండలి సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ప్రతి ఇంటికీ ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు

ఉంద్రపూడి (పామర్రు): ప్రతి ఇంటికీ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్య సేవలు చేరే విధంగా వైద్య సిబ్బంది అందరం కలిసి కృషి చేస్తున్నామని కనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ వి.వంశీకృష్ణ తెలిపారు. కనుమూరు పీహెచ్‌సీ పరిధిలోని ఉంద్రపూడి గ్రామంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎం ఏపీ హెల్త్ యాప్, ఆశ యాప్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుని అప్‌డేట్ అవ్వాలని అన్నారు. వచ్చిన సమాచారాలను పరిశీలించి తగు విధమైన సమాధానాలను ఇవ్వాలని అన్నారు. కాన్సెప్ట్ కార్యక్రమం ద్వారా వచ్చిన రోగులకు నెలకు సరిపడా మందులను ఇస్తామని అన్నారు. దీర్ఘ కాలిక వ్యాధులతో మొండి రోగాలతో బాధపడేవారి ఇళ్లకు వెళ్లి వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారికి అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణులు, బాలింతల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి ఎప్పుడు ఏ మందులు అవసరమో వాటిని సకాలంలో అందిస్తూ తగు విధమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైన వారికి కంటికి సంబంధించిన పరీక్షలను కూడా నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం గ్రామంలోని 93 మందికి వైద్య సేవలను అందించి వారికి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో బి.ఉదయ్‌కిరణ్, వైద్య సిబ్బంది శ్రీనివాస్, ఆదాంబి, 104 డీఈవో అశ్విని తదితర సిబ్బంది పాల్గొన్నారు.



ఉంద్రపూడిలో ఇంటికి వెళ్లి బాలుడిని పరీక్షిస్తున్న కనుమూరు పీహెచ్‌సీ వైద్యుడు వంశీకృష్ణ

వీఆర్‌ఏల నిరసన దీక్ష

పామర్రు: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏలు రెండు రోజుల నిరసన దీక్ష కార్యక్రమం గురువారం ప్రారంభించారు. పేస్కేల్ అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్‌ఏలుగా నియమించాలని, అర్హులైన వారిని వీఆర్వోలుగా, అటెండర్‌లుగా, వాచ్‌మెన్‌లుగా ఉద్యోగోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీఏ రికవరీ నిలిపి డీఏతో కూడిన వేతనం అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఇనుప ర్యాక్‌లు వితరణ

గుడివాడ టౌన్(నందివాడ): బ్యాంక్ ఆఫ్ బరోడా సేవా కార్యక్రమాలలో భాగంగా నందివాడ మండలంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు ఐరన్ ర్యాక్స్ అందజేసినట్లు బ్యాంక్ మేనేజర్ కోరు సునీల్ అన్నారు. బ్యాంక్ 116వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం 4 అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ ర్యాక్‌లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.విజయకుమారి, వైఎస్సార్ సీపీ నాయకుడు సరెళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు బీరువాలు పంపిణీ

గుడ్లవల్లేరు: సింగలూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా రెండు బీరువాలను గురువారం ఆ బ్రాంచి మేనేజర్ కుమారస్వామి అందజేశారు. కార్యక్రమంలో సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, ఉద్దంటి శివ నాగ మల్లేశ్వరరావు, నందం శ్రీనివాసరావు, మాచర్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యులకు అవగాహన సదస్సు

గుడ్లవల్లేరు: వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ వైద్య సేవలపై గుడ్లవల్లేరు వెటర్నరీ డెప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో గురువారం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద పశు వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ ఎం.ఎస్.ఎ.దివాకర్, వెటర్నరీ ఉప సంచాలకులు జగన్నాథరావు, 25 మండలాల వెటర్నరీ వైద్యులు పాల్గొన్నారు.

సీనియర్ టైలర్‌కు ఆర్థిక సహాయం



గుడివాడటౌన్: టైలరింగ్ వృత్తిలో స్థిరపడి ప్రస్తుతం వృత్తి నిర్వహించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సీనియర్ టైలర్‌కు టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజరు రూ.7 వేలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌కే చాన్ బాషా అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి కమిటీలో కీలకపాత్ర వహించడంతో పాటు టైలర్ల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వృత్తి నిర్వహించలేక పోవడంతో ఈ వితరణ అందజేసినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు సీహెచ్ సత్యనారాయణ, కోశాధికారి ఎం.మంగరాజు, జాయింట్ సెక్రటరీ పి.నరసింహరావు, గౌరవ అధ్యక్షుడు రసూల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన స్థలాన్ని సమీపంలో ఏర్పాటు చేయండి

గుడివాడటౌన్: దశాబ్దాలుగా పోరాడుతున్న సమస్యకు ప్రభుత్వం సహకరించినా అది ఉపయోగానికి అందుబాటులో లేకపోవడం ఇబ్బందికరమని ఎమ్మార్పీఎస్ నాయకుడు కంచెర్ల సుధాకర్ అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గురువారం దళిత నాయకులు నిరసన తెలిపి తమ సమస్యను వివరించారు. గత నెల పట్టణానికి విచ్చేసిన సీఎం జగన్ మోహనరెడ్డి దళితుల సమస్యలపై స్పందిస్తూ శ్మశాన వాటికను మంజూరు చేశారని, అయితే రూరల్ మండలం దొండపాడు గ్రామ సమీపంలో గతంలో కొనుగోలు చేసిన 8 ఎకరాల స్థలాన్ని దళితులకు ఇస్తారని చెబుతున్నారని, ఆ స్థలాన్ని శ్మశాన వాటికగా ఉపయోగించుకోవడం సాధ్యపడదన్నారు. ఇప్పటికే ప్రభుత్వం కొనుగోలు చేసిన 5 ఎకరాలు పైచిలుకు భూమి బంటుమిల్లి రోడ్‌లో ఉన్నందున దానిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు ప్రసన్న, మాణిక్యాలరావు, సుందరయ్య, యోహాను, ప్రశాంతి, యేసేపు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దళిత నాయకులు

ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పామర్రు: పామర్రు లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని లయన్స్ క్లబ్ కృష్ణాజిల్లా పూర్వ గవర్నర్ దామర్ల శ్రీశాంతి అన్నారు. స్థానిక లయన్స్ సేవా భవన్‌లో గురువారం కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం ద్వారా పలురకాల కుట్లను నేర్చుకుని వారి కుటుంబాల ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. క్లబ్‌లో ఇప్పటికే ఉన్న కుట్టు మిషన్‌లకు తోడుగా శ్రీశాంతి 2 మిషన్లు, డాక్టర్ విక్టర్ పాల్ ఒకటి, డాక్టర్ అప్పారావు ఒక కుట్టు మిషన్‌ను క్లబ్‌కు అందజేస్తామని ప్రకటించారు. శిక్షణ తరగతులకు 150 మంది మహిళలు హాజరయ్యారు. కార్యక్రమంలో క్లబ్ రీజినల్ అధికారులు కూనపరెడ్డి చంద్రశేఖర్‌రావు, బైసాని నాగేశ్వరరావు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పీఎంఎస్ ప్రసాద్, ఎం.మధుసూదనరావు, సభ్యులు బొప్పన స్వర్ణలత, పెరుమాళ్ల రాధాకృష్ణ, లంకపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలతో లయన్స్ క్లబ్ సభ్యులు